ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 243 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 9 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

ఎయిర్ షో అదుర్స్: స్మార్ట్‌లుక్‌లో రేవంత్!

హైదరాబాద్, డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం): ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన ఎయిర్ షో ఆకట్టుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎయిర్ షోను ప్రారంభించారు. సీఎంతోపాటు అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఎయిర్ షోను వీక్షించారు. 15 సర్య కిరణ్ విమానాలతో చేసిన విన్యాసాలు సందర్శకులకను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఎయిర్ షోను తిలకించేందుకు భారీ ఎత్తున నగరవాసులు ట్యాంక్‌బండ్ వద్దకు చేరుకున్నారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి నల్ల కళ్లజోడు పెట్టుకుని.. గోధుమ రంగు టీ షర్టులో స్మార్‌లుక్‌లో ఈ కార్యక్రమంలో దర్శనమిచ్చారు. మరోవైపు, ఎయిర్ షోకు సినీ హీరోయిన్లు మీనాక్షి చౌదరి, అంజలితోపాటు మరికొందరు సినీనటులు హాజరయ్యారు. ఇక, హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో హ్యాండీక్రాఫ్ట్స్, ఫుడ్ స్టాళ్లు ఏర్పాటు చేశారు. కాగా, ఐమ్యాక్స్ గ్రౌండ్స్‌లో గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ మ్యూజికల్ కాన్సర్ట్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ఎంజాయ్ చేశారు. కాగా, ఈ కార్యక్రమాలకు భారీ స్పందన వస్తుందని ముందే అంచనా వేసిన అధికారులు పెద్ద త్తున ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. "నా చేతిలో తెలంగాణ వీలునామా " తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాట్ల పరిశీలన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయ ప్రాంగణ ప్రధాన ముఖద్వారం ముందు తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు జరుగుతున్న ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితోపాటు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానిది మూర్ఖపు చర్య

తెలంగాణ తల్లి రూపం మార్చడంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్, డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం): తెలంగాణ తల్లి రూపం మార్చడంపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. 'కాంగ్రెస్ ప్రభుత్వానిది మూరపు చర్య.. ఇది ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా.?' అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశాలకు హాజరవ్వాలని.. అంశాల వారీగా ప్రభుత్వాన్ని నిలదీయాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వాలు ..మిగతా 2లో

టీ ఫైబర్, మీ సేవ యాప్ సేవలు ప్రారంభం

ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్, డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం): తక్కువ ధరకే ఇంటర్నెట్ సదుపాయం కల్పించే టీ ఫైబర్ సేవలను ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం ప్రారంభించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రజా విజయోత్సవాల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. టీ ఫైబర్ ద్వారా మొబైల్, కంప్యూటర్, టీవీ వినియోగించవచ్చని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ సేవలను పరిశీలించి మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. టీ ఫైబర్ ద్వారా సంగారెడ్డి జిల్లా శ్రీరాంపూర్ వాసులతో ఆయన మాట్లాడారు. మీ సేవ మొబైల్ యాప్‌ను కూడా మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఇందులో కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చారు. రైతులకు రుణమాఫీ, బోనస్ కోసం మొబైల్ అప్లికేషన్ ప్రారంభించినట్లు తెలిపారు మంత్రి శ్రీధర్ బాబు. ADex HDFC బ్యాంక్ రైతు రుణాలను రెండు రోజుల్లోనే పొందేలా యాప్ తీసుకు ..మిగతా 2లో

ప్రతిపక్షాలు ప్రజాతీర్పును స్వాగతించాలి: షిండే

న్యూఢిల్లీ, డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం): మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి గెలుపుపై ప్రతిపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తుండటాన్ని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే స్పందించారు. ఓడినప్పుడల్లా ఈవీఎంలను తప్పుపట్టడం వారికి అలవాటుగా మారిందని విమర్శించారు. మహారాష్ట్ర ప్రజలు ఇచ్చిన స్పష్టమైన మెజారిటీని ప్రతిపక్షాలు స్వాగతించాలని ఆయన సూచించారు. గడిచిన రెండేళ్ల మహాయుతి కూటమి పాలనలో ఎన్నో పనులు చేశామని, ఎన్నో సంక్షేమ ..మిగతా 2లో

మమతా బెనర్జీ సమర్థురాలు

'ఇండియా' బ్లాక్ లీడర్‌గా శరద్ పవార్ మద్దతు

ముంబై, డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం): ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌కు నాయకత్వం వహిస్తానన్న పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్యలపై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అధినేత శరద్ పవార్ స్పందించారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి సమర్థ నాయకురాలని ఆయన ప్రశంసించారు. శనివారం కొల్హాపూర్‌లో జరిగిన మీడియా సమావేశంలో శరద్ పవార్ మాట్లాడారు. ప్రతిపక్ష కూటమికి నాయకత్వం వహించే ఉద్దేశం, హక్కు మమతా బెనర్జీకి ఉన్నాయని చెప్పారు. 'దేశంలో సమర్థ ..మిగతా 2లో

రైతులపై మళ్లీ టియర్ గ్యాస్ ప్రయోగం

పాదయాత్రను నిలిపివేసిన కర్షకులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం): పంటలకు కనీస మద్దతు ధర సహా 12 డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన చలో ఢిల్లీ పాదయాత్రను రైతు సంఘాల నేతలు తాత్కాలికంగా నిలిపివేశారు. శంభు ..మిగతా 2లో

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట

ముగ్గురి అరెస్ట్.. కోలుకుంటున్న బాలుడు

హైదరాబాద్, డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం): సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్: సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి ముగ్గురిని అరెస్టు చేసినట్టు చిక్కడపల్లి ఏసీపీ ..మిగతా 2లో

సీఎం రేవంత్ వైఖరితో తెలంగాణ ప్రగతి మసకబారింది

మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం): సీఎం రేవంత్‌రెడ్డి అపరిపక్వ వైఖరితో తెలంగాణ ప్రగతి మసకబారిందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి అపరిపక్వ వైఖరితో తెలంగాణ ప్రగతి మసకబారిందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సీఎం నిర్వహిస్తున్న శాఖల్లోనూ పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సర పాలనపై 'ఏడాది పాలన-ఎడతెగని ..మిగతా 2లో

కాంగ్రెస్ ప్రభుత్వానిది మూర్ఖపు చర్య

మొదటి పేజీ తరువాయి...

సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని.. విగ్రహాలను మార్చుకుంటూ పోతే ఎలా అంటూ గులాబీ బాస్ ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ సమావేశాలకు రావాలి. అంశాల వారీగా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలి. రైతుబంధు తెచ్చిన ఉద్దేశం, ప్రయోజనాలు వివరించాలి. ఉద్యమంలో తెలంగాణ తల్లి అందించిన స్ఫూర్తిని వివరించాలి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైంది. మూసీ, హైడ్రా విషయంలో ప్రభుత్వ వైఖరి, గురుకులాలు, విద్యా రంగంలో వైఫల్యాలను ఎండగట్టాలి. నిర్బంధ పాలన గురించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలి. కాంగ్రెస్ మేనిఫెస్టో ఆధారంగా వైఫల్యాలను ఎత్తిచూపాలి. ఫిబ్రవరి బహిరంగ సభలో సర్కారు వైఖరిని ఎండగడతాం. ఫిబ్రవరి తర్వాత పార్టీలో అన్ని కమిటీలు ఏర్పాటు చేస్తాం. కమిటీల ఏర్పాటు తర్వాత సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపడతాం.' అని కేసీఆర్ పేర్కొన్నారు. కాగా, ఇటీవల తెలంగాణ తల్లి కొత్త విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించింది. కుడి చేతిలో తెలంగాణ ప్రజలు అభయహస్తం చూపుతూ.. ఎడమ చేతిలో

తెలంగాణలో పండించే ముఖ్యమైన పంటలను ధరించి.. తెలంగాణ ఆడబిడ్డల కట్టు, బొట్టు ఉట్టిపడేలా.. ప్రసన్న వదనంతో నిండైన రూపంలో విగ్రహాన్ని కొలువుదీర్చినట్లు ప్రభుత్వం చెబుతోంది. దీనిపై బీఆర్ఎస్ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. చేతిలో బతుకమ్మ ఉంటే బీఆర్ఎస్‌కు క్రెడిట్ ఉంటుందని.. కాంగ్రెస్ వాళ్లు కావాలనే తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ తీసేశారు. హస్తం గుర్తు కనిపించేలా తెలంగాణ తల్లి అభయహస్తం ఇస్తున్నట్లు కొత్త రూపం తీసుకొచ్చారని ఆరోపిస్తున్నారు. ఈ విగ్రహం సవతి తల్లి వంటిదని.. అసలైన తెలంగాణ విగ్రహం తమదే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలుగు తల్లి విగ్రహం.. నగలు, కిరీటంతో ఉంటే తెలంగాణ తల్లి విగ్రహం మాత్రం పేదరికంలో కనబడాలా.? అని ప్రశ్నిస్తున్నారు.

పోటాపోటీగా విగ్రహావిష్కరణలు

సోమవారం అటు అధికార కాంగ్రెస్, ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రెండూ పోటాపోటీగా విగ్రహాలను ఆవిష్కరించనున్నాయి. సోనియాగాంధీ పుట్టినరోజు, ఏడాది ప్రజాపాలన ముగింపు సంబురాలను ఘనంగా నిర్వహించేలా సర్కారు ఏర్పాట్లు చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి.. సచివాలయంలో కొత్త విగ్రహాన్ని ఆవిష్కరించనుండగా.. మేడ్చల్ జిల్లా పాత కార్యాలయంలో తెలంగాణ తల్లి పాత విగ్రహాన్ని కేటీఆర్ పునరావిష్కరించనున్నారు. మరోవైపు, కేసీఆర్‌కు సైతం ప్రభుత్వం విగ్రహావిష్కరణకు రావాలని ఆహ్వానం పంపింది.

రైతులపై మళ్లీ టియర్ గ్యాస్ ప్రయోగం

మొదటి పేజీ తరువాయి...

సరిహద్దు వద్ద ఆదివారం మరోసారి పోలీసులు బాష్పవాయువు గోళాలు ప్రయోగించడం వల్ల కొందరు కర్షకులు గాయపడడమే ఇందుకు కారణం. పంజాబ్-హరియాణా సరిహద్దు శంభు మరోసారి ఉద్రిక్తంగా మారింది. చలో దిల్లీ పిలుపులో భాగంగా రైతులు తిరిగి ప్రారంభించిన పాదయాత్రను అడ్డుకునేందుకు పోలీసులు బహుళ అంచెల బారికేడ్లను ఏర్పాటు చేశారు. రైతులు వాటిని దాటుకొని వెళ్లే ప్రయత్నం చేయగా- పోలీసులు వారిని చెదరగొట్టేందుకు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. ఈ ఘటనలో కొందరు కర్షకులు గాయపడ్డారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈరోజుకు చలో దిల్లీ పాదయాత్రను నిలిపివేస్తున్నట్లు రైతు సంఘాల నేతలు ప్రకటించారు.కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించటం సహా ఇతర డిమాండ్లు పరిష్కరించాలని శుక్రవారం సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా సారథ్యంలో 101మంది రైతులు చలో దిల్లీ పేరుతో పాదయాత్ర మొదలుపెట్టారు. పంజాబ్-హరియాణా సరిహద్దు శంభు వద్ద పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. కొందరు గాయపడగా- రైతులు పాదయాత్రను తాత్కాలికంగా నిలిపేశారు. తమ డిమాండ్లపై చర్చలు జరిపేందుకు ప్రభుత్వానికి ఆదివారం వరకు గడువు ఇస్తున్నట్లు రైతు సంఘాల నేతలు ప్రకటించారు. అయితే ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేనందున చలో దిల్లీ పాదయాత్రను తిరిగి ప్రారంభిస్తామని ఈ ఉదయం తెలిపారు. దీంతో హరియాణా ప్రభుత్వం భారీగా పోలీసులను, పారామిలిటరీ బలగాలను మోహరించింది. ఈ మధ్యాహ్నం 12 గంటలకు రైతులు తిరిగి పాదయాత్ర మొదలుపెట్టేందుకు సిద్ధం కాగా... అనుమతి ఉంటే చూపించాలని హరియాణా పోలీసులు కోరారు. రైతులు ఆ విషయాన్ని పట్టించుకోకుండా ముందుకు కదలారు. పోలీసులు మరోసారి బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. దీంతో శంభు ప్రాంతం తీవ్ర ఉద్రిక్తంగా మారింది.

ప్రతిపక్షాలు ప్రజాతీర్పును స్వాగతించాలి: షిండే

మొదటి పేజీ తరువాయి...

పథకాలను అమలు చేశామని ఏక్‌నాథ్ షిండే చెప్పారు. దాని ఫలితమే ఈ ఎన్నికల్లో తమ విజయమని అన్నారు. ఇటీవల మహారాష్ట్రతోపాటు జార్ఖండ్ అసెంబ్లీకి, వాయనాడ్ లోక్‌సభ స్థానానికి కూడా ఎన్నికలు జరిగాయని, అక్కడ వాళ్లే (ప్రతిపక్షాలు) గెలిచారని, కాబట్టి అక్కడ ఈవీఎంలు బాగున్నట్లని షిండే విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో తమకు 43.55 శాతం ఓట్లు రాగా, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమికి 43.71 శాతం ఓట్లు పోలయ్యాయని ఏక్‌నాథ్ షిండే చెప్పారు. కేవలం 0.16 శాతం ఓట్ల తేడావల్ల వాళ్లు 31 స్థానాల్లో గెలిస్తే.. తాము 17 స్థానాల్లో మాత్రమే గెలిచామని తెలిపారు. అప్పుడు వాళ్లు ఈవీఎంలపై ఎందుకు వ్యతిరేకత వ్యక్తం చేయలేదని ప్రశ్నించారు. ఈవీఎంల స్కామ్‌ను సాకుగా చూపి ఆదివారం ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేయలేదని, కానీ ఇవాళ చేశారని, అంటే ఒకరోజులో ఈవీఎంల స్కామ్ ముగిసిపోయిందా..? అని ఆయన నిలదీశారు.

మమతా బెనర్జీ సమర్థురాలు

మొదటి పేజీ తరువాయి...

నాయకురాలు. కూటమికి నాయకత్వం గురించి చెప్పే హక్కు ఆమెకు ఉంది. ఆమె పార్లమెంటుకు పంపిన ఎంపీలు కష్టపడి పని చేయడంతోపాటు అవగాహన కలిగి ఉన్నవారు' అని అన్నారు. కాగా, హర్యానా, జమ్ముకశ్మీర్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యాన్ని ఎదుర్కొంది. దీంతో ప్రతిపక్షాల 'ఇండియా' కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహించడంపై పలు ప్రాంతీయ పార్టీలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ దీనిపై ఇటీవల స్పందించారు. 'ఇండియా' కూటమికి నాయకత్వం వహించడానికి సుముఖత వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా తన పాత్రను కొనసాగిస్తూనే ప్రతిపక్ష ఫ్రంట్‌ను నడిపే బాధ్యతను కూడా తాను నిర్వహించగలనని మీడియాతో అన్నారు

సీఎం రేవంత్ వైఖరితో తెలంగాణ ప్రగతి మసకబారింది

మొదటి పేజీ తరువాయి...

వంచన' పేరిట భారాస ఛార్జ్‌షీట్‌ను తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. "ముగ్గురు మంత్రులున్నా.. ఖమ్మంలో వరద సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలమైంది. వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్తుంటే రాళ్ల దాడి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైంది. అశాంతి, అలజడితో రాష్ట్రం అట్టుడుకుతోంది. కాంగ్రెస్ హయాంలో 9 చోట్ల మతకలహాలు జరిగాయి. హైడ్రా పేరిట కూల్చివేతలు ప్రారంభించి అరాచకం సృష్టించారు. మద్యం విక్రయాలు పెంచాలని మెమోలు ఇచ్చారు. గాంధీభవన్‌లో ఇచ్చే సూచనల ఆధారంగా చట్టాలు చేస్తున్నారు" అని హరీశ్‌రావు ఆరోపించారు.

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట

మొదటి పేజీ తరువాయి...

రమేశ్ కుమార్ తెలిపారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద ఈనెల 4వ తేదీ రాత్రి పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందగా, బాలుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సినీ నటుడు అల్లు అర్జున్‌తో పాటు సంధ్య థియేటర్ యాజమాన్యంపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. బేగంపేట కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ పరిస్థితి ఆశాజనకంగా ఉందని ఏసీపీ తెలిపారు. భగవంతుడి దయతో బాలుడు పూర్తిగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. "సంధ్య థియేటర్ సంబంధించిన పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాం. థియేటర్ యాజమాన్యంలో 8మంది పార్ట్‌నర్స్ ఉన్నారు. వీరిలో ప్రతి ఒక్కరూ ఘటనకు బాధ్యులే. యజమానుల్లో ఒకరైన సందీప్, లోయర్ బాల్కనీ, అప్పర్ బాల్కనీ ఇన్‌ఛార్జి విజయ్ చందర్, సీనియర్ మేనేజర్ నాగరాజును అరెస్టును చేసి ఇప్పటికే చంచల్‌గూడ జైలుకు రిమాండ్‌కు తరలించాం" అని ఏసీపీ తెలిపారు.

టీ ఫైబర్, మీ సేవ యాప్ సేవలు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

వచ్చామన్నారు. మొబైల్‌లోనే మీ సేవ సర్వీసులు పొందేలా యాప్ రూప కల్పన చేశారు. మీ సేవలో మరో తొమ్మిది రకాల సర్వీసులను ప్రభుత్వం యాడ్ చేసినట్లు తెలిపారు. గ్యాప్ సర్టిఫికేట్.. సిటిజన్ నేమ్ చేంజ్ వంటి తొమ్మిది రకాల అంశాలను కొత్తగా అందుబాటులోకి తెచ్చామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ఇన్ని రోజులు ఫిజికల్‌గా వెళ్లి తీసుకునే అంశాను ఇక నుంచి మీ సేవ యాప్ నుంచే పొందే అవకాశం కల్పించామని మంత్రి తెలిపారు. అన్ని విభాగాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి ముందుకు సాగించాలని పని చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. డ్రగ్స్ కట్టడికి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా మిత్రా యాప్ రూపొందించామని మంత్రి తెలిపారు. చిన్న, మధ్య తరగతి సంస్థలను ఎంకరేజ్ చేయాలని పదేళ్ల తర్వాత కొత్త ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకువచ్చామని చెప్పారు.



సిరియా అధ్యక్షుడు అసద్ దుర్మరణం

విమానాన్ని కూల్చేసిన రెబల్స్..!

సిరియా, డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం): సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ మరణించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆయన తన కుటుంబంతో కలిసి ప్రయాణిస్తున్న విమానాన్ని తిరుగుబాటుదారులు కూల్చివేసినట్లు సమాచారం. అధ్యక్షుడు బషర్ అల్ అసద్ కుటుంబంతో కలిసి రాజధాని డమాస్కస్ నుంచి బయలుదేరిన కొంతసేపటి ఆ విమానం జాడ లేకుండా పోయింది. దాంతో రెబల్సే దాన్ని కూల్చివేసి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సిరియాలో ప్రభుత్వ, ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాటుదార్ల కారణంగా గత 15 ఏళ్ల నుంచి రణరంగాన్ని తలపిస్తున్న. రెండు వైపుల నుంచి భారీ సంఖ్యలో జనం ప్రాణాలు కోల్పోయారు. ఒకరిపై ఒకరు బాంబు దాడులు చేసుకుంటుండటంతో పెద్ద సంఖ్యలో అమాయక ప్రజలు కూడా మరణించారు. దేశమంతా రావణకాష్ఠంలా మారిం. సిరియా రాజధాని డమాస్కస్‌పై రెబల్స్ పట్టుబిగించడంతో అధ్యక్షుడు అసద్ కుటుంబంతో సహా పారిపోయేందుకు ప్రయత్నించి ప్రమాదం బారిన పడినట్లు తెలుస్తున్నది.

ఒకరిపై ఒకరు కాల్పులు

ఉదంపూర్‌లో ఇద్దరు పోలీసులు మృతి..!

ఉదంపూర్, డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం): జమ్మూకశ్మీర్‌లోని ఉదంపూర్‌లో ఇద్దరు పోలీసులను క్చావేశారు. ఈ ఘటనలో మరో పోలీస్ గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆదివారం ఉదంపూర్ జిల్లా కేంద్రంలోని కాళీమాత ఆలయం వెలుపల పోలీస్ వ్యాన్‌లో బుల్లెట్ గాయాలతో మృతి చెందిన పోలీసుల మృతదేహాలు కనిపించాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు బృందం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరంచినట్లు అధికారులు తెలిపారు.ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకోవడంతోనే ఇద్దరు మరణించినట్లు ప్రాథమిక విచారణలో తేలిం. ఇద్దరి మధ్య కలహాలే కారణమని అనుమానిస్తున్నారు. రహమ్‌బాల్ ప్రాంతంలో వాగ్వాదం జరిగిందని.. ఆ తర్వాత ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకోవడం ఇద్దరు మృతి చెందారని.. మరొకరు గాయపడ్డారని ఎస్ఎస్పీ అమోద్ నాగ్‌పురే పేర్కొన్నారు. డిపార్ట్‌మెంట్ వాహనంలో సోపోర్‌లోని ఎస్టీసీ తల్వారాకు వెళ్తుండగా ఈ ఘటన జరిగిందన్నారు. ఈ ఘటన వెనుక నిజానిజాలను తెలుసుకునేందుకు విచారణ జరుపుతున్నట్లు వివరించారు. ప్రాథమిక విచారణలో ఏకే-47 రైఫిల్ ఉపయోగించినట్లు తేలిం. గాయపడ్డ వ్యక్తి సురక్షితంగా ఉన్నారని.. పోస్టుమార్టం కోసం ఉదంపూర్ జీఎంసీకి తరలించినట్లు చెప్పారు.

ఘనంగా మాజీ సిడిసి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి సోదరుడు కుమారుడు

కృష్ణవర్ధన్ రెడ్డి, లతశ్రీల వివాహం

నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవితా రెడ్డి

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న సిడిసి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి

కొత్తకోట, డిసెంబర్ 8(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన మాజీ సి డి సి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి సోదరుడు వెంకటేశ్వరరెడ్డి, వనజ దంపతుల ఏకైక కుమారుడు మూలమల్ల కృష్ణవర్ధన్ రెడ్డి వివాహం లత శ్రీ తో ఆదివారం ఘనంగా జరిగింది.వరుడు కృష్ణ వర్ధన్ రెడ్డి స్వగృహంలో జరిగిన ఈ వివాహ వేడుకల్లో మహబూబ్ నగర్ మాజీ జెడ్ పి చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవితా రెడ్డి, సిడిసి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి (గొల్ల బాబు) మాజీ వనపర్తి జిల్లా జడ్ పి వైస్ చైర్మన్ గుండ్రాతి

నూతన వదూ వరులను ఆశీర్వదిస్తున్న మాజీ సర్పంచ్ ఎం భీమ్ రెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ ఎం చంద్రశేఖర్ రెడ్డి

వామన్ గౌడ్, జెడ్ పి టి సి లు పొగాకు విశ్వేశ్వర్, రావుల జితేంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ పి జె బాబు, మాజీ సర్పంచ్ మూలమల్ల భీమ్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బి రాములు, మాజీ ఉపాధ్యాయులు మూలమల్ల మోహన్ రెడ్డి, మాజీ ప్రధానోపాధ్యాయులు ఏం శేఖర్, ప్రధానోపాధ్యాయులు ఏవి దినేష్ కుమార్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఏఎస్ఐ మూలమల్ల గోపాల్ రెడ్డి, ప్రభాత ఉదయం మేనేజింగ్ డైరెక్టర్ ఎం దామోదర్ రెడ్డి, కొత్తకోట శ్రీ వేంకటేశ్వర ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ జీవి జయప్రకాష్, ఎర్రవల్లి మండల బిఆర్ఎస్ నాయకులు గంగిరెడ్డి శ్రీధర్ రెడ్డి, గంగిరెడ్డి రవీందర్ రెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

బుద్వేల్ శ్రీ శృంగేరి శంకర మఠంలో జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న స్వాములు

బుద్వేల్‌లో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామీ మహా పడి పూజ కార్యక్రమం

బుద్వేల్, డిసెంబరు8 (ప్రభాత ఉదయం): బుద్వేల్ శ్రీ శృంగేరీ శంకర మఠం ఆవరణలో ఆదివారం బుద్వేల్ అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో మహా పడి పూజ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామీ మహా పడి పూజ పేరుతో బుద్వేల్ లో అయ్యప్ప మాలలు వేసిన స్వాములందరు కలసి ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కేరళ కు చెందిన తాంత్రి శివ నర్సిం హ్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా బొబ్బిలి కిరణ్ గౌడ్, శ్రీకాంత్ లు పాడిన అయ్యప్ప స్వామీ పాటలు స్థానికులను ఎంతగానో ఆకుట్టుకున్నాయి. స్థానిక పెద్దలు పుంజాల హరిచరణ్ గౌడ్, కుక్కునూరి శ్రీనివాస్ గౌడ్ లు స్వాములకు అన్నదాన మహా ప్రసాదాన్ని అందజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

లక్ష్మీగూడలో జరిగిన అయ్యప్ప పూజలలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

లక్ష్మి గూడ వాంబే కాలనీ లో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, డిసెంబరు8 (ప్రభాత ఉదయం) : మైలార్దేవుపల్లి డివిజన్ లక్ష్మీగూడ వాంబే కాలనీ లో ఆదివారం జరిగిన శ్రీ అయ్యప్ప స్వామీ మహా పడి పూజ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. కన్నుల పండువగా జరిగిన శ్రీ అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు, ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో ముందుకు సాగినట్లయితే అంతా మంచే జరుగుతుందన్నారు.

దుర్గానగర్‌లోని సెంట్రింగ్ యూనియన్ కార్యాలయంలో సమావేశం అయిన కాంట్రాక్టర్లు

సెంట్రింగ్ ధరలు పెంచాలి: యూనియన్ అధ్యక్షుడు ఆడికె మల్లేష్

మైలార్ దేవ్ పల్లి డివిజన్ నూతన సెంట్రింగ్ యూనియన్ ఎన్నిక రెండవ సారి అధ్యక్షులుగా అడికె మల్లేష్ ఏకగ్రీవం

రాజేంద్రనగర్, డిసెంబర్ 8(ప్రభాత ఉదయం)నిర్మాణ రంగంలో సరైన ధరలు లేక సెంట్రింగ్ గుత్తేదారులు నష్టాలు చవిచూస్తున్నారని మైలార్ దేవ్ పల్లి డివిజన్ సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులు ఆడికె మల్లేష్ అన్నారు. ఆదివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ దుర్గానగర్ లోని సెంట్రింగ్ యూనియన్ కార్యాలయంలో కాంట్రాక్టర్ల సమావేశం నిర్వహించి నూతన యూనియన్ పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షుడు అడికె మల్లేష్ మాట్లాడుతూ.. భవన రంగంలో సెంట్రింగ్ ధరలు గత నాలుగు సంవత్సరాల నుండి పెరగలేకపోతున్నాయని అన్నారు. 2025వ సంవత్సరం నుండి ధరలను పెంచాలని సెంట్రల్ కమిటీ వారికి విన్నపించుకున్నామని అన్నారు. నిర్మాణ రంగంలోని అన్ని రకాల గుత్తేదారులు ధరలు పెరుగుతున్నాయి కాని సెంట్రింగ్ ధరలు పెరగడంలో ఆలస్యం అవుతుందన్నారు. కాంట్రాక్టర్లు ఏకతాటిపై ఉన్నట్లయితే సెంట్రింగ్ ధరలు పెంచడానికి ఆస్కారం ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

డివిజన్ నూతన సెంట్రింగ్ యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక

అధ్యక్షులుగా ఆడికె మల్లేష్, ఉపాధ్యక్షులుగా శామర్తి శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా గాంధారి వెంకటేష్ సహాయకార్యదర్శులుగా మెతుకుల దేవప్ప, కోషాధికారిగా ఎస్ బాల్ రాజ్ , ఆర్గనైజింగ్ కార్యదర్శిలుగా పి అశోక్,బి ధన్ రాజ్. ఏ శంకర్ .పి శేఖర్, సలహాదారులుగా ఎం దర్శన్, జి యాదగిరి, సింహాద్రి,జి. రమేష్ టి, శ్రీనివాస్ రెడ్డి, యం రమేష్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..

బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ రెవరెండ్ కె సుందర్ పాల్

ఈ నెల 10న రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫామిలీస్ క్రిస్మస్ వేడుకలు

బుద్వేల్, డిసెంబరు8(ప్రభాత ఉదయం): ఈనెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు గండిపేట్ మండలం కిస్మత్ పూర్ లో గల రాక్ చర్చి క్యాంపస్ లో గల మన్నా మిలీనియం సెంటర్ లో రాజేంద్ర నగర్ పాస్టర్స్ ఫ్యామిలీస్ క్రిస్మస్ వేడుకలను నిర్వహించనున్నట్లు రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె.సుందర్ పాల్ తెలిపారు. ఈ వేడుకల్లో బైబిల్ సందేశాలలో రాక్, మన్నా మినిస్ట్రీస్ కో – ఫౌండర్ బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి అందజేయమన్నారని తెలిపారు. ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పాల్గొంటారన్నారు. రాజేంద్ర నగర్ ప్రాంతానికి చెందిన పాస్టర్లు పాస్టరమ్మ లతో కలిసి హాజరు కావాలన్నారు. పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీలో ఉన్న పాస్టర్లందరికి బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ వేడుకలలో పాస్టర్స్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు, క్రైస్తవ పెద్దలు పాల్గొంటారన్నారు. పాస్టర్ లందరూ సకాలంలో వేడుకలకు హాజరై దేవుని మహిమ పరచి, ఆయన ఆశీర్వాదాలు పొందుకోవాలన్నారు.

నూతన వదూ వరులను ఆశీర్వదిస్తున్న బి ఆర్ ఎస్ యువనేత కార్తీక్ రెడ్డి

పలు కళ్యాణోత్సవాలలో నూతన వదూ వరులను ఆశీర్వదించిన యువ నేత కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్, డిసెంబర్ 8(ప్రభాత ఉదయం) బి ఆర్ ఎస్ యువ నేత కార్తిక్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం లొని పలు కళ్యాణ మండపం లో పెళ్లిళ్లకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం క్వీన్ ప్యాలెస్ కళ్యాణ మండపంలో మహేష్, రజిత నవ వధూవరులను ఆశీర్వదించారు .యువ నాయకుడు కార్తీక్ రెడ్డి తోపాటు మాజీ కౌన్సిలర్ వెంకటేష్ , మాజీ వార్డ్ కమిటీ సభ్యుడు సోమ శ్రీనివాసు గుప్తా, స్థానిక నాయకులు రాఘవేందర్ యాదవ్,ఉప్పల్ శ్రీను ,రవి ముదిరాజ్ ,అరుణ్ ముదిరాజ్ ,కొంపల్లి జగదీష్, రాజు ,ఈశ్వర్, వెంకటేష్ ,నరసింహ, కురుమ లింగం, అశోక్ కుమార్ ,బాలరాజ్ ,అంగద్ తదితరులు పాల్గొన్నారు.

మన్నా ఫుల్ గాస్పెల్ చర్చ్‌లో ఆరాధన నడిపిస్తున్న సండే స్కూల్ చిన్నారులు

రాజేంద్రనగర్ మున్నా ఫుల్ గాస్పల్ చర్చిలో చిల్డ్రన్స్ క్రిస్టమస్ వేడుకలు

బుద్వేల్, డిసెంబరు 8(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ మున్నా ఫుల్ గాస్పెల్ చర్చిలో ఆదివారం చిల్డ్రన్స్ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చ్ పాస్టర్ సిహెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీ హెచ్ ప్రభావతిల ఆధ్వర్యంలో ఈ క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. చైర్మన్ గా బ్లెస్సి వ్యవహరించారు. ఆరాధన ను జాయ్ నడిపించారు. బైబిల్ సందేశాలను రిషిత వివరించారు.

పాస్టర్ దంపతుల చేత కేక్ కట్ చేయిస్తున్న రెవరెండ్ డాక్టర్ ప్రేమానందం :

ఈనెల 10వ తేదీన మన్నా ఫుల్ గాస్పల్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజేస్ వివాహ వార్షికోత్సవ వేడుకలు ఉన్నందున ఆదివారం రెవరెండ్ జాన్ మోజేస్, సిస్టర్ సీ హెచ్ ప్రభావతి దంపతులచేత డాక్టర్ ప్రేమానందం కేక్ కట్ చేయించారు.

కేకే కట్ చేసిన రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజేస్ దంపతులు

జిల్లా యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నాగేందర్ రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయం

జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండకల్ల నాగేందర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా యూత్ ప్రెసిడెంట్ నాగేందర్ రెడ్డికి సన్మానం..

రాజేంద్రనగర్,డిసెంబర్08(ప్రభాత ఉదయం) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షులు కొండకల్ల నాగేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఇండియన్ నేషనల్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా యుత్ ప్రెసిడెంట్ గా కొండకల్లా నాగేందర్ రెడ్డి గెలుపొందడంతో ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.మొత్తం కొండకల్లా నాగేందర్ రెడ్డికి 20,515 ఆన్ లైన్ ఓట్లు రాగ ప్రత్యర్థిపై 4875 భారీ ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.నాగేందర్ రెడ్డి పార్టీ కష్ట కాలంలో పార్టీని వీడకుండా గత 15 సంవత్సరాల నుంచి అహర్నిశలు శ్రమిస్తూ పార్టీ కోసం పని చేశారని గుర్తు చేశారు.రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డిలతో పాదయాత్ర చేస్తూ కృషి చేశారన్నారు.కస్తూరి నరేందర్ గెలుపు కోసం కృషి చేశారని వివరించారు.నాగేందర్‌రెడ్డి గెలుపొందడంతో ఘనంగా పూలమాలలు వేసి,శాలువాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్,గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సర్దార్ హర్మేందర్ సింగ్,బీ బ్లాక్ ప్రెసిడెంట్ మహమ్మద్ కలిక్,స్టేట్ యుత్ సెక్రెటరీ విగ్నేష్,అత్తాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ జీ.ప్రవీణ్ కుమార్ రెడ్డి,అత్తాపూర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కే.నాగరాజ్,మహిళా ప్రెసిడెంట్ రమాదేవి,అత్తాపూర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ గురు,సురేష్ రెడ్డి,కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మధుబన్ కాలనీలోని యేసు రక్త స్వరం మినిస్ట్రీస్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

బుద్వేల్, డిసెంబరు8(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ మధుబన్ కాలనీలో గల యేసు రక్త స్వరం మినిస్ట్రీస్ లో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. సిస్టర్ సుజాత ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో బండ్లగూడ భవాని నగర్ కు చెందిన సిస్టర్ స్వర్ణ రాజారాం బైబిల్ సందేశాలను అందజేశారు. ఏసుక్రీస్తు జననం లోకానికి వెలుగులు తీసుకువచ్చిందని తెలిపారు. యేసయ్య నశించిపోతున్న మానవాళి పాప ప్రాయశ్చిత్తం కోసం భూలోకంలో నరావతారి గా జన్మించాడన్నారు. ఆయన మార్గంలో నిత్య జీవం ఉంటుందన్నారు. బైబిల్ వాక్యాన్ని అందజేసిన సిస్టర్ స్వర్ణ రాజారాం ను సిస్టర్ సుజాత కుటుంబ సభ్యులు సన్మానించారు.

బైబిల్ సందేశాలను వివరిస్తున్న సిస్టర్ స్వర్ణ రాజారామ్

యేసు రక్త స్వరం మినిస్ట్రీస్ సంఘ సభ్యులు

సిస్టర్ స్వర్ణ రాజారామ్ ను సన్మానిస్తున్న సిస్టర్ సుజాత, తదితరులు

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

గండిపేట, డిసెంబర్ 8(ప్రభాత ఉదయం) నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు నేటి యువతకు స్ఫూర్తిదాయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆదివారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ లో రజక సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... దొరల పెత్తనాన్ని ఎదిరించిన దీశాలి అని, రజాకారాలను తరిమికొట్టిన వీర వనిత అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ అని తెలిపారు. ఆమె తొలి పోరాటానికి నాంది పలికిందన్నారు. ధొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘడించి విజయం సాధించిందని ఐలమ్మ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నార్సింగ్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్,కౌన్సిలర్లు, రజక సంఘ అధ్యక్ష,కార్యదర్శులు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

కోకాపేటలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

అయ్యప్ప స్వామి పూజల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి దంపతులు

అయ్యప్ప స్వామి పూజల్లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీడీకే అరుణ

హైదరాబాద్, డిసెంబర్ 8(ప్రభాత ఉదయం) అయ్యప్ప నామస్మరణ తో భాగ్యనగరం మార్మోగింది. ఆదివారం జరిగిన అయ్యప్ప స్వామి పూజలో కేంద్ర మంత్రి,తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి లోక కల్యాణం కోసం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ లో పాలమూరు ఎంపీ డీకె అరుణ, బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి కి లోకాన్ని గెలిచిన వీరుడిగా పేరు ఉంది అని,ఆయన దయ అందరి పైన ఉండి,లోకం అంత సుభిక్షంగా ఉండాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రతి ఏడాది అయ్యప్ప స్వామి మహా పడి పూజ నిర్వహిస్తారని బొక్క బాల్ రెడ్డి తెలిపారు. భాగ్యనగరం లో ఈసారి కూడా అత్యంత భక్తి ప్రపత్తులతో వేల మంది స్వామి అయ్యప్ప మాల దీక్ష దారులై ఉన్నారు అని,వారి నిష్ఠ తో చేసిన పూజల వలన ఈ నగరం శోభతో కళకళలాడుతూ ఉంటుందిన్నారు. కావ్యా కిషన్ రెడ్డి ప్రతి ఏడాది ఈ పడి పూజ కోసం ఎన్నో జాగ్రతలు తీసుకుంటూ,అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ,మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్,మెదక్ ఎంపీ రఘునందన్ రావు,ఎంఎల్సీ రామచంద్రరావు తో పాటు అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి పూజల్లో పాల్గొన్న పాలమూరు ఎంపీ డీకె అరుణ



ఇంటింటికి ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గడప గడపకు కాంగ్రెస్ నినాదంతో ఉత్సాహంగా పనిచేస్తున్నాం

ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

కూకట్‌పల్లి, డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం) గడప గడపకు కాంగ్రెస్ నినాదంతో ఎంతో ఉత్సాహంగా పనిచేస్తున్నామని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న సందర్భంగా గత రెండు రోజులుగా కార్యకర్తలు, నాయకులు బస్తీల్లో, కాలనీల్లో కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రచారం చేశామన్నారు. ఆదివారం బాలానగర్ డివిజన్ లోని ఫిరోజ్ గూడలో ఇంటింటికి తిరిగినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఏవిధంగా అయితే పనిచేశమో అదేవిధంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజల్లోనే కాకుండా కాంగ్రెస్ కార్యకర్తల్లో సైతం ఒక ఊపును ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న, మధు మోహన్, బందిగా బాలనర్సింహ గజనంద్ శేఖర్, జెల్లా శివ, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న నాయకులు

నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు

కొత్తకోట, డిసెంబర్ 8(ప్రభాత ఉదయం) మండలంలోని రామకృష్ణాపురంలో సి డి సి మాజీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి సోదరుడు వెంకటేశ్వర్ రెడ్డి కుమారుని వివాహము ఆదివారం వారి స్వగృహంలో జరిగింది. కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో పి శ్రీకాంత్ రెడ్డి వివాహం, అదేవిధంగా బిపిఆర్ గార్డెన్‌లో కీ"శే"హరినాథ్ శెట్టి కూతురు ప్రవళిక వివాహము, అప్పరాలలో బొగ్గు మొగులన్న కుమారుడు సోమేశ్వర్ వివాహమ పట్టణ కేంద్రంలో జరిగింది. మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన వివాహ వేడుకల్లో సి డి సి చైర్మన్ గొల్ల బాబు,కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పిజె బాబు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు శేఖర్ రెడ్డి, మాసన్న,శివ రాములు, పి మోహన్ రెడ్డి, పి రవీందర్ రెడ్డి, కదిరి సాయిలు యాదవ్,వనపర్తి కృష్ణారెడ్డి, పి శ్రీనివాస్ రెడ్డి, జగన్ రెడ్డి, జెకె ప్రసాద్,జలంధర్ రెడ్డి, యాదగిరి, నాగేశ్వర్ రెడ్డి, కోటీశ్వర్ రెడ్డి,దామోదర్ రెడ్డి, రాములు యాదవ్ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అక్షయ్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన ఆప్ నాయకులు

పాపిరెడ్డి నగర్‌లో మినిస్ట్రీస్ మినీ క్రిస్మస్ వేడుకలు

పాల్గొన్న కాంటెస్టింగ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్‌పల్లి, డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ రోడ్డు నెంబర్ 12 సెంటర్ రోడ్డులో శనివారం రాత్రి జరిగిన మినిస్ట్రీస్ మినీ క్రిస్మస్ వేడుకల్లో చర్చి ఫాదర్ ఆహ్వానం మేరకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టింగ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారికి అడ్వాన్స్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ శాంతికి మారుపేరే క్రిస్మస్ వేడుకలన్నారు. ఈ విధంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డిని అలాగే ఇతర నాయకులను క్రిస్మస్ వేడుకల నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్స్ అలిగశన్,సోలమన్, జైపాల్ రెడ్డి, తెట్టేబావి ఆనంద్, కృపాల్ రెడ్డి, ప్రమోద్, గడ్డం సునీల్, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, అహెూలియా, మాయ బాల నరసయ్య, డాకురి అక్కిరెడ్డీ, అశోక్, కమతం లత, కృష్ణ రెడ్డి, ఇప్రహీద్, రవి మరియు ఇతర కాలనీ వాసులు పాల్గొన్నారు.

రైతుల కోసం ధరణి కొత్త యాప్, కొత్త చట్టం

పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం): కమిటీ నివేదిక ఆధారంగా ధరణి పోర్టల్‌ను ఎలా ప్రక్షాళన చేయాలో చూస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్: కమిటీ నివేదిక ఆధారంగా ధరణి పోర్టల్‌ను ఎలా ప్రక్షాళన చేయాలో చూస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రైతులకు మంచి జరిగే ప్రతి సూచననూ స్వీకరిస్తామన్నారు. ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు 'మా ప్రభుత్వం వచ్చాక ధరణిలో కొన్ని మార్పులు చేశాం. పోర్టల్ నిర్వహణను ఈ నెల ఒకటో తేదీ నుంచి విదేశీ సంస్థ నుంచి ఎన్ఐసీకి మార్చాం. 2020 ఆర్‌వోఆర్ చట్టంలో లోపాలు సరిచేసి 2024 ఆర్‌వోఆర్ చట్టం తెస్తున్నాం. కొత్త చట్టాన్ని రేపటి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదింపజేస్తాం. ధరణి కొత్త యాప్, కొత్త చట్టం సామాన్య ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది" అని అన్నారు. గత ప్రభుత్వం వీఆర్‌వో వ్యవస్థను రాత్రికి రాత్రే రద్దు చేసిందని, కానీ, రెవెన్యూ గ్రామాలకు ఒక అధికారి ఉండాలని స్థానికులు కోరుకుంటున్నారని చెప్పారు. 2004-2014 మధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చిందని మంత్రి పొంగులేటి అన్నారు. అయితే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014- 2023 మధ్య కాలంలో కేవలం 1.52 లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మాత్రమే టెండర్లు పిలిచారన్నారు. గత ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని.. చేసి చూపించామని, ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహంపైనా భారాస రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. ఫామ్‌హౌస్‌లో కూర్చొని కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. త్వరలోనే సర్వే వ్యవస్థను కూడా పటిష్ఠం చేస్తామని, ఇందుకోసం 1000 సర్వేయర్ల పోస్టులను భర్తీ చేస్తామని పొంగులేటి తెలిపారు.

ఆధార్ ఫ్రీ అప్‌డేట్‌కు ఇదే చివరి ఛాన్స్

మిగిలింది ఆరు రోజులే!

ఆధార్ కార్డు వినియోగదారులకు అలర్ట్- ఫ్రీగా ఆధార్ అప్ డేట్ చేసుకునేందుకు డిసెంబరు 14తో ముగుస్తున్న గడువు. ప్రస్తుతం ఏ పని చేయాలన్నా ఆధార్ కార్డు ఉండాల్సిందే. అంత ఉపయోగకరమైన ఆధార్ కార్డులో ఒక్క చిన్న పొరపాటు ఉన్నా ముఖ్యమైన పనులు నిలిచిపోవచ్చు. ఈ నేపథ్యంలో ఆధార్ కార్డులో ఉన్న తప్పులను సరిదిద్దుకునేందుకు కేంద్రం అవకాశాన్ని కల్పించింది. డిసెంబరు 14లోపు ఫ్రీగా ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం గడువు ఇచ్చింది. అంటే ఆధార్ ఫ్రీ అప్‌డేట్‌కు ఇంకా వారం రోజుల సమయం మాత్రమే ఉంది. ఈలోగా ఆధార్ అప్‌డేట్ చేసుకోకపోతే ఆధార్ సెంటర్‌కు వెళ్లి రూ. 50 చెల్లించి అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఆన్‌లైన్‌లోనే ఈజీగా ఆధార్‌ను అప్ డేట్ చేసుకోవచ్చు. ఫ్రీ అప్‌డేట్ ప్రాసెస్ :

ఆధార్ కార్డును అప్ డేట్ చేసేందుకు మొదట ఉడాయ్ పోర్టల్ https://myaadhaar.uidai.gov.in/portal లోకి వెళ్లండి.

తర్వాత ఎంటర్ ఆప్షన్ పై క్లిక్ చేయండి. మీ ఆధార్ నంబర్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి, 'సెండ్ %ఓటీపీ%' ఆప్షన్ పై ప్రెస్ చేయండి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వచ్చిన తర్వాత, దాన్ని నమోదు చేసి ఎంటర్ ఆప్షన్ పై క్లిక్ చేయండి.

పేరు లేదా చిరునామా వంటి మీరు అప్ డేట్ చేయాలనుకుంటున్న వివరాలు ఉన్న ఆప్షన్ ను ఎంచుకోండి. అందుకు సంబంధించిన కొన్ని డాక్యుమెంట్లను అప్ లోడ్ చేసి సబ్మిట్ ఆప్షన్ పై క్లిక్ చేయండి.

ఇలా సింపుల్‌గా ఆధార్ కార్డును ఉచితంగా అప్ డేట్ చేసుకుకోవచ్చు. అప్ డేట్ చేసిన ఏడు పనిదినాల తర్వాత అప్ డేట్ అయిన కొత్త ఆధార్ కార్డును పొందొచ్చు.

అయితే వేలిముద్రలు, ఐరిస్ స్కాన్‌లు, ఫొటోగ్రాఫ్‌ల వంటి బయోమెట్రిక్ అప్ డేట్ కోసం సమీపంలోని ఆధార్ కేంద్రాన్ని సందర్శించాలి.

ఆధార్ ఎందుకు అవసరం?

వివిధ ప్రభుత్వ సేవలను పొందడానికి ఆధార్ కార్డు తప్పనిసరి. అలాగే ఆధార్ గుర్తింపు కార్డుగానూ పనికొస్తుంది. అడ్రస్, వయసు నిర్ధరణ ప్రూఫ్ గా ఉపయోగపడుతుంది. అలాగే బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయడానికి, అలాగే కేవీసీ ధ్రువీకరణకు ఆధార్ తప్పనిసరి. పాస్ పోర్టు, రెసిడెన్స్ సర్టిఫికెట్ కోసం ఆధార్ కార్డు ప్రూఫ్ గా యూజ్ అవుతుంది. అలాగే ఆధార్ ఫేస్ అథెంటికేషన్ ద్వారా పెన్షనర్లు ఇంటి నుంచి వెళ్లకుండానే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు లేదా జీవన్ ప్రమాణ్‌ను రూపొందించుకోవచ్చు.

ఒకవేళ ఆధార్ కార్డు పోతే ఏం చేయాలి?

కొంతమంది అనుకోకుండా ఆధార్ కార్డును పోగొట్టుకుంటారు. అప్పుడు కొత్త కార్డును పొందేందుకు ఇలా చెయ్యాలి.

ముందుగా యూఐడీఏఐ అధికారిక వెబ్‌సైట్‌లో (https://uidai.gov.in) లాగిన్ అవ్వాలి. దాని తర్వాత వచ్చే విండోలో ఎన్‌రోల్ మెంట్ ఐడీ రిట్రైవ్ (ఈఐడీ/యూఐడీ) అనే ఆప్షన్ పై క్లిక్ చేయాలి.

ఆ తర్వాత అడిగిన సమాచారాన్ని అందించి గెట్ ఓటీపీ అనే ఆప్షన్ పై క్లిక్ చేయాలి.

రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. దానిని ఎంటర్ చేసి సబ్మిట్ బటన్ నొక్కాలి.

దాంతో మీ ఆధార్ కార్డు ఎన్‌రోల్‌మెంట్ ఐడీ నంబర్ కంప్యూటర్ స్క్రీన్ పై కనిపిస్తుంది. దాంతో ఆధార్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

అలాగే మీ ఆధార్ ఎన్‌లోర్‌మెంట్ ఐడీని పొందేందుకు హెల్ప్ లైన్ నంబరు 1947కి కాల్ చేయవచ్చు. అలాగే ఐవీఆర్ సిస్టమ్ ద్వారా కూడా ఆధార్ కార్డు ఎన్‌రోల్ మెంట్ నంబరును పొందొచ్చు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.